
తెలుగుదేశం
ప్రజాగళం
బాపట్ల నియోజకవర్గం
స్వాగతం! సుస్వాగతం!!
రండి.. తరలి రండి... జయప్రదం చెయ్యండి.
తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
ప్రజాగళం సభను విజయవంతం చెయ్యండి.
నీతి, నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు నిదర్శనం,
అనగారిన వర్గాల ఆశాదీపం, బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు కోసం,
మన బాపట్లను బంగారు బాట పట్టించేందుకు, మనకోసం వస్తున్నారు,
వేలాదిగా తరలి వద్దాం..
చంద్రన్న సభను విజయవంతం చేద్దాం.
బహిరంగ సభ
ది.31.03.2024
ఆదివారం మ.4.00 గం.లకు, అంబేద్కర్ విగ్రహ కూడలిలో, బాపట్ల.
వేగేశన నరేంద్ర వర్మ
బాపట్ల తెలుగుదేశం జనసేన బీజేపీ
ఉమ్మడి MLA అభ్యర్థి
తెన్నేటి కృష్ణప్రసాద్
బాపట్ల తెలుగుదేశం జనసేన బీజేపీ
ఉమ్మడి MP అభ్యర్థి

సాగర్ చెంత.. నీటికి చింత


తాగునీటికోసం మండుటెండలో మహిళల అవస్థలు

మాచర్ల టౌన్, మార్చి 30: మాచర్ల మండలం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సమీపంలోని లంకమోడులో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. 15 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రంజాన్‌మాసం కావడంతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు తాగునీటి కష్టాలు పరీక్ష పెడుతున్నాయి. అరకొరగా వచ్చే కొద్దిపాటి నీటిని బేసిన్ అడ్డుగా పెట్టి మహిళలు బిందెలలో నింపడం కాలనీలో తీవ్ర నీటి ఎద్దడికి అద్దం పడుతోంది. కులాయిల్లో అరకొరగా వచ్చే ఆనీటిలోనూ మట్టి, మురుగు, గుడ్డ ముక్కలు వస్తున్నా ఆ నీటిని తాగుతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలకృత్యాలకు సైతం క్యాన్‌నీరు కొనుక్కోవాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మండుటెండలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు తాగునీటి సమస్య సవాలుగా మారింది. సమస్యపై ఎన్నిమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదంటూ మహిళలు వాపోతున్నారు.

యువత భవితను నిర్దేశించే ఎన్నికలివి

- ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పాల్గొన్న ఎంపీ లావు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని తదితరులు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 30: ప్రస్తుతం జరగబోతున్న ఎన్నికలే రాష్ట్ర యువత భవితను నిర్దేశించ బోతున్నాయని, ప్రజలంతా ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రైవేట్ ఉపాధ్యాయులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ప్రత్తిపాటితో పాటు నరసరావుపేట పార్లమెంట్, లావు శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేని శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ అసమర్ధ పాలనలో యువత చదువుకున్న చదువులు నిరర్ధకంగా మారాయని, ఇందుకు జగన్ ఏలుబడే ఉదాహరణ అన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, సిబ్బంది పూర్తి అసంతృప్తిగా ఉన్నాయన్నారు. రాజధాని నిర్మాణం కావాలన్నా, పోలవరం పూర్తి కావాలన్నా, ఏటా డీఎస్సీ క్రమంతప్పని జాబ్ నోటిఫికేషన్‌లతో యువతకు మంచి భవిష్యత్ కావాలంటే తెలుగుదేశం కూటమితోనే సాధ్యమన్నారు. చిలకలూరిపేటను అన్ని విధాలా అభివృద్ధి చేసిన తనతో పాటు ఉన్నత విద్యాసంస్థలు నిర్వహిస్తున్న లావు శ్రీకృష్ణ దేవరాయలను బలపరచాలని ప్రత్తిపాటి కోరారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ చిలకలూరిపేట అభివృద్ధి చేసింది ఎవరు?, నరసరావుపేట ఎంపీగా నేనే చేశాను. ఎవరైతే ప్రజలకు అందుబాటులో ఉంటారో, అభివృద్ధికి పాటుపడతారో ఆలోచించి ఓటు వేయాలన్నారు. అనంతరం యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని, విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, రాష్ట్ర ప్రయోజనాలు వదిలేసి, సొంత ప్రయోజనాలే అజెండాగా పాలన సాగించారని ధ్వజమెత్తారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే పార్లమెంట్ అభ్యర్థి లావుకు, శాసనసభ అభ్యర్థి ప్రత్తిపాటికి మద్దతుగా నిలవాలన్నారు.

మూడు రాజధానులంటూ ముంచారు

- 1565వ రోజుకు ఆందోళనలు


బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరాలలో ఆందోళన చేస్తున్న మహిళలు

తుళ్ళూరు, మార్చి 30: రాష్ట్ర రాజధాని అమరావతికి ప్రభుత్వం భూములు అడిగితే 33వేల ఎకరాలు ఇచ్చామని, అభివృద్ధి కొనసాగుతున్న తరుణంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు రాజధానులని రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. మూడు రాజధానులు వద్దు మొదట భారతదేశ పటంలో పేర్కొన్న రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతిని అభివృద్ధి చేయాలన్నారు. అమరావతి రాష్ట్ర సంపద అని తెలిసినా సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేయటం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1565వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి, వారి వారి ఇళ్ల వద్ద నుంచి పలువురు రైతులు నిరసనలు, దీక్షలు చేశారు. సొంత ప్రయోజనాల కోసం మూడు రాజధానులు అని సీఎం జగన్‌రెడ్డి భూములిచ్చిన రైతులను నట్టేట ముంచే క్యాక్రమం తలపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

ఉద్యోగం అక్కడ.. విధులు ఇక్కడ

- నెల్లూరు జిల్లా ఉద్యోగి రేపల్లె తహసీల్దారు కార్యాలయంలో విధులు
- ఇక్కడ చక్రం తిప్పుతున్నవైనం


రేపల్లె తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ షేక్ షరీఫ్


తహసీల్దారు రవీంద్రబాబు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నెల్లూరు జిల్లా ఇంజిమూర్ మండలం ఓటుకూరు గ్రామం వీఆర్ఏ షరీఫ్

రేపల్లె, మార్చి 30: ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి అందుకు విరుద్ధంగా తనపై అధికారి ఎక్కడికి బదిలీ అయితే అక్కడకు వెళ్ళి అనధికారికంగా ఆయనకు డ్రైవర్‌గా వ్యవహరిస్తూ అధికారిక వ్యవహారలన్నింటినీ చక్కబెడుతూ జేబులు నింపుకుంటున్నాడు. నెల్లూరు జిల్లా ఇంజిమూరు తహసీల్దారుగా విధులు నిర్వహించిన టి.రవీంద్రబాబు ఎన్నికల దృష్ట్యా జనవరి నెలలో రేపల్లె తహసీల్దారుగా బదిలీపై వచ్చారు. నెల్లూరు జిల్లా ఇంజిమూరు మండలం ఉంగుటూరు గ్రామం వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న షేక్ షరీఫ్ ఆయన వెంటే ఉండేవారు. తహసీల్దారు వెంటే ఇక్కడకు వచ్చి వ్యవహారాలన్నీ చక్కబెడుతూ తాను జేబులు నింపుకుంటున్నాడు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

ఆరుగురు వేమెన్‌ల లైసెన్స్‌ల సస్పెన్షన్

గుంటూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలతో మిర్చియార్డులో నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం చేయించిన వేమెన్ అసోసియేషన్ నాయకులను మార్కెటింగ్‌శాఖ జేడీ కాకుమాను శ్రీనివాసరావు సస్పెన్షన్ చేశారు. ఈ నెల 22వ తేదీన మిర్చియార్డులోని వేమెన్ అసోసియేషన్ కార్యాలయంలో వైసీపీ నేతలతో అసోసియేషన్ నాయకులు సమావేశం ఏర్పాటుచేయించి వైసీపీకి మద్దతు ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సమావేశంలో క్రియాశీలకంగా వ్యవహరించిన వేమెన్‌లు గోరంట్ల రాజగోపాల్, కొండా శ్రీనివాసరెడ్డి, లక్కిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ప్రత్తిపాటి కృష్ణప్రసాద్, కొటారి శ్రీహరిరావు, చల్లా కోటిరెడ్డిలను సస్పెన్షన్ చేశారు.

మహిళలు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి: పెమ్మసాని


విద్యార్థినులతో కలిసి అభివాదం చేస్తున్న పెమ్మసాని

గుంటూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కిరణ్ మజుందర్ షా, ఇంద్రా నూయి వలె మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెద పలకలూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైనె్సస్ ఫర్ విమెన్ కాలేజీలో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భవిష్యత్తులో ఏ బాధ్యతలు చేపట్టినా ప్రతి అంశంలోను నెంబర్ వన్‌గా ఎదగాలని సూచించారు. తాను ఈరోజు ఇంత హుందాగా ఉండడానికి తన తల్లి, భార్య ప్రధాన కారణమని తెలిపారు. ఓటు హక్కు తొలిసారి ఉపయోగించుకునే ముందు మహిళలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధికి ఉపయోగపడే నాయకులను ఎన్నుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కును ఎన్టీఆర్ అందిస్తే చంద్రబాబు నాయుడు మహిళా సాధికారికతను అందించారని వివరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, సంస్థ డైరెక్టర్ కూర్మనాథం తదితరులు పాల్గొన్నారు. కాగా సెయింట్ మ్యాథ్యూస్ లూథరన్ చర్చ్‌లో శనివారం జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పెమ్మసాని ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ గుంటూరు తూర్పు, పశ్చిమ అభ్యర్థులు, పిడుగురాళ్ల మాధవి, మహమ్మద్ నసీర్, మేని తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి జంగా.. వైసీపీకి బిగ్ షాక్

- నేడు చేరనున్న ఎమ్మెల్సీ

నరసరావుపేట, మార్చి 30: జిల్లాలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. వైసీపీకి బిగ్‌షాక్ తగలనుంది. ఆ పార్టీని వీడి సీనియర్‌లు టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తెలుగుదేశం తీర్థం పుచ్చుకోనున్నారు. అయనతోపాటు గురజాల నియోజకవర్గంలోని పలువురు నేతలు వైసీపీని వీడి జంగాతో టీడీపీలో చేరనున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆదివారం జరగనున్న పర్యటనలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఆయన పార్టీ చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి చంద్రబాబుతో కలసి పార్టీలో చేరే అంశంపై చర్చలు జరిపారు. జంగా చేరికకు చంద్రబాబు అంగీకరించారు. మాజీ ఎమ్మెల్యే, గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేనితో కూడా చర్చలు జరిపారు. గురజాల నియోజకవర్గంలో ప్రత్యర్థులుగా ఉన్న జంగా, యరపతినేని ఇరువురు ఒకే పార్టీలో కలసి పనిచేయనున్నారు. ఈమేరకు చర్చలు సఫలమయ్యాయి. యరపతినేని విజయం కోసం జంగా కృషి చేయనున్నారు.

పవన్ పర్యటనను విజయవంతం చేద్దాం

- జనసేన పీఏసీ చైర్మన్ మనోహర్


మార్కెట్ ప్రాంతంలో పవన్‌కల్యాణ్ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మనోహర్

తెనాలి రూరల్, మార్చి 30: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తెనాలి పర్యటనను విజయవంతం చేద్దామని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 3న మునిసిపల్ మార్కెట్ ప్రాంగణంలో పురవేదిక వద్ద జరిగే పవన్‌కల్యాణ్ బహిరంగసభకు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పండ్ల వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం చేసే ఈ పోరాటంతో వ్యాపారులు, చిరు వ్యాపారులు కూడా తమవంతుగా సహకరించాలన్నారు. అన్నాబత్తుని జయలక్ష్మి, గౌరీశంకర్, పలువురు టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలులో వీడని నిర్లక్ష్యం


గాజుల్లంక సచివాలయం వద్ద నిర్మించిన దిమ్మెపై కనిపిస్తున్న జగన్ చిత్రం


గాజుల్లంకలో ఏర్పాటుచేసిన బెంచీలపై రాజకీయ నాయకుల పేర్లు

కొల్లూరు, మార్చి 30: ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులోకి వచ్చి రెండు వారాలు అయిన దానిని అమలు పరచడంలో అధికారులు నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. మండలంలోని గాజుల్లంక కలోని సచివాలయం ఎదురుగా నిర్మించిన సిమెంట్ దిమ్మెపై జగన్ చిత్రం కనిపిస్తోంది. పైగా గ్రామంలో పలు చోట్ల గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెంచీలపై రాజకీయ నాయకులు పేర్లు కనిపించడం గమనార్హం. వాటికి కూడా ముసుగు వేయాల్సి ఉండగా సచివాలయ సిబ్బంది తమకేమీ సంబంధం లేనట్లుగా వదిలి వేశారు. ఎంపీడీవో లక్ష్మీకుమారి, తహసీల్దార్ పుల్లారావులు రెండుసార్లు సమావేశాలు ఏర్పాటుచేసి చెప్పినా గాజుల్లంక కార్యదర్శి చెవికి ఎక్కలేదేమో లేదా మారుమూల గ్రామం కదా ఎవరు చూస్తారులే అని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారో వారికే తెలియాలి. ఇటీవల సర్పంచ్ ఇంటిపై ఉన్న హోర్డింగ్ తొలగించకపోవడంతో ఎంపీడీవో ఆ కార్యదర్శికి నోటీసులు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో ఎన్నికల కోడ్ అమలు చేయడంలో నిర్లక్ష్యం వీడక పోవడం గమనార్హం.

ఎన్నికల విధుల్లో అధికారుల నిర్లక్ష్యం


పార్కు చేసి ఉన్న కారు, చెట్టుకింద కూర్చుని ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది

అమృతలూరు, మార్చి 30: ఎన్నికల సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం కఠినచర్యలు తీసుకుంటున్నా కిందిస్థాయి సిబ్బందిలో నిర్లక్ష్యం వీడలేదు. అమృతలూరు, చుండూరు మండలాలకు సంబంధించి ఉమ్మడిగా ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటుచేశారు. ఈ స్క్వాడ్ గ్రామాల్లో తిరుగుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘన లేకుండా అక్రమంగా మద్యం, నగదు తరలింపులు అడ్డుకోవడం వంటి చర్యలు చేపట్టాలి. అలా చేయకుండా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కారు పార్కుచేసి సిబ్బంది చెట్టు కింద కూర్చున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యథేచ్ఛగా వైసీపీ కోడ్ ఉల్లంఘనలు

- పట్టించుకోని అధికార యంత్రాంగం


పెదనందిపాడులో సుచరిత ఫొటో, వైసీపీ రంగులతో దర్శనమిస్తున్న శిలా ఫలకం


విగ్రహాల వద్ద దర్శన మిస్తున్న వైసీపీ రంగులు

ప్రత్తిపాడు, మార్చి 30: ప్రత్తిపాడు ఎన్నికల అధికారులు ఇంకా అధికర పార్టీకి కొమ్ముకాస్తూనే ఉన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా వైసీపీ విషయంలో మాత్రం అధికార యంత్రాంగం మొత్తం చూసిచూడనట్టు పోతున్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పెదనందిపాడులో కనిపిస్తున్న ఈ దృశ్యాలు. పెదనందిపాడులో శిలా ఫలకాలపై వైసీపీ రంగులు ఇంకా దర్శన మిస్తున్నాయి. అంతే కాకుండా ఆ శిలాఫలకంలో మేకతోటి సుచరిత ఫొటోలు ఉన్నాయి. విగ్రహాలు ఉన్న చోట సైతం పార్టీ రంగులు లేకుండా చేయాల్సి ఉంది. కాని విగ్రహాలకు అయితే ముసుగులు వేశారు కాని రంగులు మాత్రం అలాగే ఉంచారు. ఈ విషయంలో ఎన్నికల అధికారులు మాత్రం చూసీ చూడనట్టే వ్యవహరిస్తున్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు పెంపు

తాడికొండ, మార్చి 30: రాష్ట్రంలోని ఏపీ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చేరుటకు నిర్వహించి ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు ఏప్రిల్ 5వ తేదీ వరకు పెంచటం జరిగిందని తాడికొండ ఏపీఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ పి.జోగారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో అన్ని సీట్లకు, 6, 7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి విద్యార్థులను నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఏప్రిల్ 25వ తేదీన అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు నోటిఫికేషన్

తెనాలి అర్బన్, మార్చి 30: పట్టణంలోని జగ్గడిగుంటపాలెంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో రానున్న విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు ప్రిన్సిపల్ శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. బాలవాటిక, 1వ తరగతి, 2 నుంచి 9వ తరగతి వరకు ఏర్పడే ఖాళీలను అనుసరించి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. విద్యాలయంలో జనన ధ్రువీకరణ, ఆధార్ చూపి ప్రవేశ దరఖాస్తు పొందాలని తెలిపారు. 1వ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని చెప్పారు. 11వ తరగతి ప్రవేశాలకు సీబీఎస్ఈ, స్టేట్ బోర్డు ఫలితాలు విడుదల అయిన 10 రోజుల్లో దరఖాస్తు పొందాలన్నారు. బాలవాటిక, 1వ తరగతి ప్రవేశ దరఖాస్తులను ఏప్రిల్ 15 లోగా అందించాలని, ఎంపికైన విద్యార్థుల జాబితాను ఏప్రిల్ 19న ప్రకటిస్తామన్నారు. వివరాలకు విద్యాలయంలో సంప్రదించాలన్నారు.





● నిబంధనలకు విరుద్ధంగా మున్నంగి రీచ్‌లో భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు

ఇసుక రీచ్‌లలో.. బరితెగింపు



గుండిమెడ వద్ద నదిలో భారీ యంత్రాలతో ఇసుకను తోడేస్తున్న దృశ్యం

ఇసుక.. మాఫియా

● అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులే అండ

● ఆందోళనలపై ఉక్కుపాదం మోపుతున్న అధికారులు
● మంగళగిరి నియోజకవర్గంలో అధికారుల విచిత్రవైఖరి
● కోడ్ వచ్చినా.. రీచ్‌లలో ఆగని ఇసుక అక్రమాలు
● గుల్లవుతున్న గుండిమెడ, వల్లభాపురం రీచ్‌లు

మంగళగిరి, మార్చి 30:మంగళగిరి నియోజకవర్గంలో గుండిమెడ, వల్లభాపురం రీచ్‌లలో రేయింబవళ్లు ఇసుక తోడివేత, అక్రమ రవాణా జోరుగా సాగుతున్నాయి. గత మూడేళ్లపాటు జేపీ వెంచర్స్ పేరుతో ఈ రెండు రీచ్‌లలో చట్టాలు, నిబంధనలను తుంగలో తొక్కితమకు అడ్డెవరు అన్నట్టుగా ఇసుకను దోచేశారు. ప్రతిపక్షాలు ఇసుకరీచ్‌ల వద్ద ఆందోళనలు చేపట్టినా, పర్యావరణ ప్రేమికులు న్యాయస్థానాల్లో కేసులు వేసినా.. ఇసుక రీచ్‌ల దోపిడీ మాత్రం ఇసుమంతైనా తగ్గలేదు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాతైనా ఇసుక దోపిడీకి కొంతైనా కళ్లెం పడుతుందని ఆశించినా అడియాసలే అయ్యాయి. కోడ్ అమల్లోకి వచ్చాక వున్న రెండు మాసాల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్న ఆతృత కొద్దీ ఇసుక దోపిడీని మరింత ముమ్మరం చేశారు.

కాంట్రాక్ట్ ఎవరిదైనా..

గతంలో ఇసుక రీచ్‌ల కాంట్రాక్టు ఏజెన్సీ జేపీ వెంచర్స్ అన్నారు. జేపీ వెంచర్స్ కాంట్రాక్టు పీరియడ్ ముగిసినప్పటికీ గుండిమెడ, వల్లభాపురం రీచ్‌లలో మాత్రం ఇసుక దోపిడీ ఒక్కరోజు కూడ ఆగలేదు. కాంట్రాక్టు ఎవరిదైనా.. అసలు కాంట్రాక్టు వున్నా లేకున్నా.. సంబంధిత శాఖల నుంచి ఆదేశాలు లేకున్నప్పటికీ వైసీపీ బడా నాయకులు మాత్రం ఇసుకరీచ్‌ల వద్ద దాదాపు రౌడీయిజం చేస్తూ మరీ ఇసుకను దోచేస్తూ వచ్చారు. ఇసుక దందాను అడ్డుకోవాల్సిన గనుల శాఖ, రెవెన్యూ శాఖ, రివర్ కన్జర్వేషన్ అధికారులు, పోలీసులు ఇసుక అక్రమ రవాణాకు సంపూర్ణంగా సహకరిస్తూ వచ్చారు. పైగా ఇసుకరీచ్‌ల వద్ద ఆందోళన చేసేందుకు వచ్చిన ప్రతిపక్ష పార్టీల వారిని అడ్డుకుంటూ ఇసుక అక్రమ తోడివేత, అక్రమ రవాణా చేస్తున్నవారికి ప్రభుత్వ యంత్రాంగం రక్షణ కల్పిస్తూ వచ్చింది.

అక్రమాలను గుర్తించిన ఎంఓఈఅండ్ఎఫ్ అండ్ సీసీ

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో జరుగుతున్న ఇసుక దందాను గురించి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఈ రీచ్‌లలో క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, అటవీ, క్లైమేట్ చేంజ్ (ఎమ్ఓఈఎఫ్ అండ్ సీసీ) అధికారులతో ఓ జాయింట్ కమిటీని గత జనవరిలో ఏర్పాటుచేసింది. ఈ కమిటీ జనవరి 17నుంచి 19వ తేది వరకు మూడు రోజులపాటు గుంటూరు జిల్లాలో ఎనిమిది, కృష్ణాజిల్లాలో ఆరు ఇసుక రీచ్‌లను సందర్శించి ఆయా రీచ్‌లలో జరుగుతున్న అక్రమాల దందాను గుర్తించింది. విరామమే లేకుండా రోజుకు 24 గంటలపాటు భారీ మిషనరీని వినియోగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను ఆసాంతం తోడేస్తున్న తీరును గుర్తించి కమిటీ ఆశ్చర్యపోయింది. రీచ్‌లలో సీసీ టీవీలు లేకపోవడం, సరైన వేబిల్స్ లేకుండా, కంప్యూటర్ జనరేటెడ్ బార్‌కోడ్ పర్మిట్లు లేకుండా రవాణా చేస్తున్న తీరును చూసి కమిటీ కంగుతింది. రీచ్‌లలో తాము గుర్తించిన ఈ అక్రమాలను గురించి కమిటీ ఎన్జీటీకి గత నెల రోజుల కిందట నివేదికను సమర్పించింది. అయినా, ఇసుక అక్రమార్కులు ఎక్కడా వెరవలేదు.

ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలంటూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవటంతో జనమే చివరకు రీచ్‌ల దగ్గరకు వెళుతున్నారు. అక్రమార్కులు మాత్రం మరింత బరితెగించి జనంపైకి ట్రాక్టర్‌లను దూకిస్తూ, టైర్ల కింద పడేసి తొక్కిస్తూ, కత్తులు కటార్లతో దాడులకు తెగబడుతున్నారు. కానీ అధికార యంత్రాగం చోద్యం చూస్తుండటం కొసమెరుపు. నిన్నటి వరకు ప్రభుత్వ పెద్దల ప్రమేయం, నేతల ఆదేశాలున్నాయని అధికారులు దాడులు చేయలేదనుకుంటే, ఇప్పుడు ఎన్నిల కోడ్ అమలులో ఉన్న తరుణంలో ఏ రాజకీయ నేతలతో పనిలేకున్నా, ఇంకా వారికి వత్తాసుపాడుతూనే ఉన్నారు. అదేమంటే... ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలున్నాయని, ఏమీ చేయలేమని కొందరు బహిరంగంగానే చెబుతుంటే, మరి కొందరు పోలీస్, సెబ్ అధికారులయితే మరో అడుగు ముందుకేసి వసూళ్లకు సై అంటున్న పరిస్థితి. నిన్నటి వరకు ఎమ్మెల్యే, మంత్రి పేరుచెప్పి ఇసుక తరలించారని, ఇప్పుడు ఆ పప్పులేవీ ఉడకవని, ఈ రెండు నెలలు టైం మాదంటూ, నిలబెట్టి మరీ వసూళ్లకు సిద్ధపడుతున్నారని తాజాగా లారీ యజమాన సంఘాలే ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఏ రీచ్‌కు అనుమతులున్నాయో! వేటికి లేవనేది కూడా రహస్యమే.

కృష్ణాతీరం భారీగా కోత..

మంగళగిరి నియోజకవర్గంలో గుండిమెడ, వల్లభాపురం రీచ్‌లలో జరుగుతున్న ఇసుక దందాతో దిగువ కృష్ణాతీరం భారీ కోత పడుతూ వస్తుంది. దీంతో పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుంది. మరోవైపు గుండిమెడ రీచ్ నుంచి రోజుకు అయిదొందలకు పైబడి భారీ ట్రక్కుల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా వల్లభాపురం రీచ్ నుంచి రోజుకు 300 నుంచి 350 ట్రక్కుల వరకు దోచేస్తున్నారు. గుండిమెడ రీచ్‌నుంచి ఒక్కో ట్రక్కులో 20 నుంచి 25 టన్నుల వరకు ఇసుకను తరలించుకుని పోతున్నారు. గుండిమెడ రీచ్‌నుంచి ట్రక్కులు కరకట్ట రోడ్డు మీదుగా ప్రాతూరు వచ్చి అక్కడనుంచి ప్రాతూరు- కుంచనపల్లి రోడ్డుమీదుగా హైవే ఎక్కి విజయవాడ, మంగళగిరి, గుంటూరు వైపు తరలివెడుతున్నాయి. రోడ్లు సైతం ఈ భారీ వాహనాల తాకిడికి దెబ్బతినిపోతున్నాయి. గత ఆరేడు మాసాలుగా జేపి వెంచర్స్ బదులుగా ముఖ్యమంత్రి బంధువే ఈ రీచ్‌లను స్వయంగా దోచుకుంటున్నారంటూ సమీప గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.



● మున్నంగిలో ఇసుక అక్రమ తవ్వకాల కోసం నదిలో దారులు

● నిబంధనలకు పాతరేసి... అడ్డగోలుగా తవ్వేస్తూ...

● అనుమతులతో పనిలేకుండా ఇష్టమొచ్చిన చోట తవ్వకాలు
● మైనింగ్ శాఖకు అడ్డుకునే ధైర్యమేదీ!
● భూగర్భ జలాలు అడుగంటుతున్నా కన్నెత్తి చూడదు
● నెలవారీ మామూళ్లు కడితే చాలు.. పోలీస్, సెబ్‌కు పట్టదు
● అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామంటే కత్తులు, రాడ్‌లతో దాడులు
● ట్రాక్టర్‌లతో తొక్కించి చంపేందుకూ సిద్ధం
● మొన్న అమరావతి, నిన్న మున్నంగి ఘటనలే నిదర్శనం

తెనాలి, మార్చి 30, (ఆంధ్రజ్యోతి): గతంలో జేపీ సంస్థ, నిన్నటి వరకు జీసీకేసీ సంస్థ పేరుచెప్పి ఇసుక తవ్వేశారు. గత 6 నెలల నుంచి మరింత బరితెగించి అక్రమ తవ్వకాలకు తెగబడుతున్నారు. గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో ప్రకాశం బ్యారేజికి దిగువున గుండిమెడ, పెదకొండూరు, మున్నంగి, వల్లభాపురం, బొమ్మువానిపాలెం, గాజుల్లంక, జువ్వలపాలెం రీచ్‌లలో తవ్వకాలకు అనుమతులున్నాయని చెబుతున్నారు. అటు పల్నాడు, గుంటూరు జి ల్లాల్లో బ్యారేజికి ఎగువున కె.వి.పాలెం, కొత్తపల్లి, చామర్రు, మల్లాది, వైకుంఠపురం రీచ్‌లలో అనుమతులున్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే వారికి ఆయా రీచ్‌లలో అనుమతిచ్చిన ప్రదేశం ఎక్కడ? తవ్వుతున్నది ఎక్కడనేది మాత్రం పర్యవేక్షించే వారే లేరు. ఇక్కడ తవ్వేది తక్కువైతే, అక్రమ తవ్వకాలు మాత్రం అసలు రీచ్‌లకు దగ్గర్లో మరో చోట తవ్వేస్తున్నా పట్టించుకునే వారేలేరు. ఈ మధ్య జగనన్న కాలనీల పేరుతో బుసక రీచ్‌లకు అనుమతులు తీసుకుని ఇసుకను తరలిస్తున్నారు. కొల్లూరు మండలం జు వ్వలపాలెం రీచ్‌కు అనుమతిస్తే అక్కడ అసలు తవ్వకాలే జరపలేదు. దీనికి దూరంగా జువ్వలపాలెం-ఓలేరు మధ్య నదిలో తవ్వేస్తున్నారు. అయితే కలెక్టర్‌లు ఇక్కడ పరిశీలిస్తే మాత్రం అంతా బాగుందన్నట్టే కనిపించే పరిస్థితి. పెనుమూడి దగ్గర నీటిలో ఇసుక తవ్వకాలకు అనుమతిలేదు. కానీ ఇక్కడా తవ్వకాలు ఆగలేదు. కొల్లూరు మండలం గాజుల్లంకలో మరో రీచ్‌కు అనుమతి ఉందని అధికారులు చెబుతుంటే చిలుమూరు, పెసర్లంక-పెదలంక మధ్య పట్టా భూముల్లోనూ అడ్డు లేకుండా తవ్వేస్తున్నారు. గతంలో ఈ లంకల్లో రైతులు అక్రమ తవ్వకాలను అడ్డుకుంటే, వారి ఇళ్లకు అర్ధరాత్రులు పోలీసులను వెంటబెట్టుకుని మరీ వెళ్లి అక్రమార్కులు బెదిరించిన పరిస్థితి. అన్నవరం, బొమ్మువానిపాలెం, కొల్లిపర, అత్తలూరివారిపాలెం, పెదకొండూరు, ప్రాతూరు ప్రాంతాల్లోనూ అక్రమతవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతూనే ఉన్నాయి.

అడ్డుకుంటే తొక్కేస్తారా..?

గతంలో అమరావతి మండలంలో ఇసుక అక్రమ తవ్వకాల ఫొటోలు తీసేందుకు వెళితే విలేకరిపై విచక్షణా రహితంగా దాడిచేసి, చంపబోయారు. తాజాగా మున్నంగిలోనూ స్థానికులు అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు అడు గంటిపోతున్నాయని గగ్గోలు పెడుతూ అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే ఇసుక అక్రమ తవ్వకందారులు, వారి అనుచరులు ట్రాక్టర్లతో జనాన్ని తొక్కించేందుకు కొద్దిసేపు భయానక వికృత క్రీడకే తెరతీశారు. గుద్దించి పడిపోయిన వ్యక్తిపైకి టైరు ఎక్కించి కదలకుండా చేసి, అతను వేడుకుంటున్నా వదలకుండా మిగిలినవారు కాళ్లతో విచక్షణారహితంగా తన్నారు. మరికొందరు నిలబడి ఉన్న జనంపైకి కత్తు లు, రాడ్‌లు తీసుకుని దాడికి తెగబడ్డారు. కరకట్టపై వెళ్లే వాహనదారులు కూడా భయపడిపోయి పరుగులుపెట్టాల్సిన పరిస్థితి. అయితే ఈ ఘటనపై వేగంగానే స్పందించిన పోలీసులు దాడిచేసిన వారినీ, దెబ్బలు తిన్నవారిలో కొందరిని స్టేషన్‌కు తీసుకొచ్చినా, చివరకు పై వత్తిడులతో కేసు కట్టకుండా రాజీ ప్రయత్నాలు చేశారనే విమర్శ వచ్చింది. అయితే దాడి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటంతో తర్వాత తప్పనిసరై కేసు నమోదు చేశారని బాధితు లు చెబుతున్నారు. ఇంతటి దారుణ పరిస్థితులు కనిపిస్తు న్నా అధికార యంత్రాంగం మాత్రం ఎన్నికల వేళ ఇంకా మీనమేషాలు లెక్కించటం విమర్శలకు కారణమవుతోంది.

నిబంధనలన్నీ ఎక్స్‌కవేటర్ చక్రాల కింద కప్పెట్టేసి...

ఇసుక రీచ్‌లలో ఇసుక తవ్వాలంటే దానికి వాల్టా చట్టం నుంచి గ్రీన్‌ట్రిబ్యునల్ నిబంధనల వంటివి సవాలక్ష ఉన్నా యి. కానీ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఇవే మీ వర్తించవు. ప్రస్తుతం ఏ రీచ్‌లో ఇసుక తవ్వాలన్నా కేవలం కూలీల సాయంతోనే తవ్వాలి. భారీ ఎక్స్‌కవేటర్లు ఉపయోగించకూడదు. నదిలోకి ట్రాక్టర్‌ల వంటివి మినహా కనీసం ఆరు చక్రాల లారీలను కూడా దింపటానికి వీలులేదు. సాయంత్రం 6 తర్వాత తవ్వకాలు ఆపాల్సిందే. మైనింగ్ శాఖ అనుమతిచ్చిన ప్రదేశంలో మాత్ర మే అనుమతించిన పరిమాణం,లోతుకు మించి తవ్వటానికి వీలులేదు. కనీసం నీటి చె మ్మ కూడా బయటకు కనిపించేలా తవ్వటానికి వీలులేదు. నదీ ప్రవాహం ఉన్న పాయల వెంట అసలు తవ్వకాలు జరపటానికి వీలులేదు. నీటి అ డుగున తవ్వకాలు జరపాల్సివస్తే, ఎంత పరిమాణం? ఎక్కడెక్కడ తియ్యవచ్చనేది అధికారులు నిర్ణయించిన ప్రకారమే డ్రెడ్జర్‌లతో తియ్యాలి. ఇవి కాకుండా మరిన్ని కఠిన నిబంధనలు చాలానే ఉన్నా, ఇవేమీ ఇక్కడ పనిచెయ్యవు. ఈ ప్రాంతాల్లో ఏ రీచ్‌కూ పర్యావరణ, ఇతర అనుమతులు లేవని, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయంటూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఇసుక రీచ్‌లన్నిటినీ ఆపేయాలని ఎప్పుడో ఆదేశాలిచ్చింది. నిబంధనల మేరకు తవ్వకాలు జరిగిందీ, లేనిదీ నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తే, కలెక్టర్‌లే అవేమీ లేవని నివేదికలివ్వటం ఇక్కడ దందా వెనుకున్న అక్రమార్కుల అండకు నిదర్శనం. ఒక్క రీచ్‌లో కూడా కూలీలతో తవ్వకాలు జరుపుతున్నదిలేదు. ఏకంగా భారీ ఎక్స్‌కవేటర్లు తీసుకొచ్చి మరీ ఇసుక తవ్వేస్తున్నారు. పైగా ఇసుక మేటవేసిన మందాన్ని బట్టి అడుగు నుంచి మూడు అడుగుల లోతులో తవ్వాల్సిఉన్నా, మీటర్ల కొద్దీ తవ్వేస్తున్నారు.

సమాచారం కావాలంటే అర్జీ పెట్టాల్సిందే..

గుంటూరు జిల్లాలో ఏ రీచ్‌ల కు అనుమతులున్నాయో! ఎక్కడెక్కడ తవ్వకాలు జరపొచ్చనే సమాచారం కావాలన్నా, మరే ఇతర వివరాలు కావాలన్నా ఒక అర్జీ పెట్టాల్సిందే. సామాన్యుడికైనా, మరెవరికైనా ఇదే నిబంధన. మున్నంగి రీచ్‌లో అక్రమ తవ్వకాలు ఏమీ లేవు. ఒకవేళ అనుమతించిన ప్రదేశంలో కాకుండా అక్రమంగా మరెక్కడైనా తవ్వుతున్నారనే అనుమానం ఉంటే వారికిచ్చిన అనుమతి పత్రంలో అక్షాంశ, రేఖాంశాలుంటాయి. జీపీఆర్ఎస్ ద్వారా మీరే పరిశీలించుకోవచ్చు. నిబంధనల అతిక్రమణ జరగటంలేదు. యంత్రాల విషయం పరిశీలిస్తాం.

- జిల్లా మైనింగ్ అధికారి చంద్రశేఖర్

పోలీస్, సెబ్ శాఖలు

కొందరు అధికారులు వత్తిడులకు రీచ్‌లలో ఏం జరిగినా వారికి సంబంధం లేదన్నట్టు ఉంటారు. మరికొందరు రెండు, మూడు రీచ్‌లలో మాత్రమే చాలావరకు కట్టడి చేస్తున్నాం అనిపిస్తున్నారు. ఇంకొందరయితే అవేమీ మాకు సంబంధం లేదన్నట్టు లారీ యజమానుల దగ్గర నుంచి నెలవారీ మామూళ్లకు వాట్సప్ గ్రూపులు పెట్టి మరీ వసూళ్లు చేసేస్తున్నారనేది లారీ యజమానుల ఆరోపణ.

భూగర్భ 'ఘనుల' శాఖ

ఇసుక తవ్వకాలకు అనుమతులివ్వాలి కాబట్టి మారు మాట్లాడకుండా ఇచ్చేస్తారు. వారు అనుమతించిన చోట తవ్వుతున్నారా? లేక అక్రమంగా ఇతర ప్రదేశాల్లో తవ్వేస్తున్నారా అనేది చూసేందుకు రీచ్‌లలో అడుగు పెట్టటానికి కూడా సాహసించరు.

భూగర్భ జలవనరుల శాఖ

నదుల్లో ఇసుక తవ్వకాలకు నేతలు, వారి అనుచరులు ఎక్కడ అడిగితే అక్కడ 'నో అబ్జెక్షన్' అంటూ అనుమతులు ఇవ్వాల్సిందే. నీరు బయటపడేలా వాల్టా నిబంధనలకు విరుద్ధంగా భారీ లోతుల్లో తవ్వేస్తున్నా, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని నదీ తీరవాసులు గొంతెత్తి అరుస్తున్నా వీరికేమీ వినిపించవు.

పర్యావరణం, నీటిపారుదల శాఖ

ఈ శాఖలకు ఇక్కడ చోటేలేదు. వారిని కాగితాలపై సంతకాల వరకే పరిమితం చేశారు. జిల్లాల కలెక్టర్‌లైతే రీచ్‌లను స్వయంగా పరిశీలించి, అక్రమ తవ్వకాలు పక్కనే కనిపిస్తున్నా అటువైపు కన్నెత్తికూడా చూడకుండా అంతా బ్రహ్మాండంగా ఉందని, ఎక్కడా అక్రమ తవ్వకాలే జరగటంలేదని ఏకంగా జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కే నివేదికలిచ్చేస్తారు.

● ఇదీ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాల దందా వెనుక జరుగుతున్న లోగుట్టు. కింది స్థాయి అధికారి నుంచి జిల్లాల పాలనాధికారుల వరకు రీచ్‌లలో జరుగుతున్నది అక్రమమే అని తెలిసినా, మారు మాట్లాడే సాహసం కూడా చేయకుండా నేతలకు జీ హుజూర్ అంటూ అధికారులే చేతులెత్తేస్తుండటం విచిత్రమే.

కొన్నిచోట్లయితే పది నుంచి 18 అడు గుల లోతులో గుంతలుపెట్టి మరీ ఇసుక తవ్వేస్తున్నారు. ఇసుక పొర కింద నీరు బయటకు కనిపించకూడదు... కానీ నీరు బయటకు వచ్చినా దానిలోనూ పదడుగుల వరకు ఇసుక తవ్వేస్తున్నారు. నీరంతా ఆవిరై, భూగర్భ జలా లు అడుగంటిపోవటానికి కారణమవుతోంది.

అధికారులకు చిత్తశుద్ధి కరువు..

అధికారులు నిజంగా చిత్తశుద్ధితో తవ్వకాలను పర్యవేక్షిస్తున్నారనుకుంటే, ఒక్క రీచ్‌లో కూడా పొక్లెయిన్ లేకుండా మొత్తాన్నీ సీజ్ చేసేవారే. కానీ ఎక్కడా ఇటువంటిది జరగటం లేదు. ఒక్కో రీచ్‌లో కనీసం మూడు నుంచి ఆరుకుపైగా భారీ పొక్లెయిన్లు ఇసుక తవ్వేస్తున్నాయి. అధికారిక, అనధికార రీచ్‌లన్నీ లెక్కేస్తే బ్యారేజి ఎగువున, దిగువున మొత్తం 100కుపైగా భారీ పొక్లెయిన్‌లు కృష్ణానదిని తోడేస్తున్నాయి. కనీసం వీటిని కట్టడి చేసినా కొంతైనా అక్రమాలు తగ్గే అవకాశం ఉంటుంది. తాజాగా మరోమారు జిల్లాల కలెక్టర్‌లు రీచ్‌ల బాట పట్టనున్నారనేది సమాచారం. అప్పటికైనా గత పరిశీలనల్లా కాకుండా అక్రమ తవ్వకాలపై ఆరా తీస్తే తీరవాసుల గొంతెండే పరిస్థితికి ఉపశమనం లభిస్తుంది.



● తవ్వకాలతో ఏర్పడిన భారీ గుంతలు



పరిమితికి మించి లారీలో ఇసుక

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.26(ఆదివారం)

సహరీ (ఉదయం) 4.46 (సోమవారం)

చంద్రబాబు ప్రజాగళం నేడే

● బాపట్ల పట్టణంలో రోడ్‌షో నిర్వహణ
● అంబేడ్కర్ కూడలిలో బహిరంగ సభ
● తరలిరానున్న టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు
● రాత్రికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బస

బాపట్ల, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం బాపట్లలో ప్రజాగళం సభ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను టీడీపీ నేతలు ఇప్పటికే పూర్తి చేశారు. శ్రేణులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా బాపట్లలోని టీడీపీ కార్యాలయంలో కూటమి నేతలు శుక్రవారం సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ప్రచారం కోసం తొలిసారి చంద్రబాబు జిల్లాకు రానుండడంతో అధినేతకు ఘన స్వాగతం పలికేందుకు తెలుగుదేశం నేతలు సిద్ధమయ్యారు. జిల్లా కేంద్రం కావడం, అందునా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం కూడా కావడంతో పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు బీజేపీ, జనసేన పొత్తులో ఉన్నందున ఆ పార్టీల మద్దతుదారులు కూడా భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. అంతేకాకుండా పాలకపార్టీ వైఖరిపై విసిగిపోయి ఉన్న సామాన్య ప్రజలు సైతం స్వచ్ఛందంగా చంద్రబాబుకు బ్రహ్మరథం పడతారనే ధీమాను టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి పెద్దఎత్తున చేరికలు కూడా ఉండనున్నాయి. అప్పికట్ల సర్పంచ్‌తో పాటు మరికొంత మంది వైసీపీ నాయకులు అధినేత సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారని తెలుస్తోంది.

టీడీపీలో జోష్...

ప్రజాగళం సభ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్లకు రానుండడంతో టీడీపీలో జోష్ కనబడుతోంది. పొత్తు పొడిచాక జరుగుతున్న తొలి సభ కావడంతో కూటమి ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చంద్రబాబు ప్రచారం చేపట్టనున్నారు. వైసీపీ దుర్మార్గ పాలన అంతమొందించడమే లక్ష్యంగా అధినేత చేపట్టిన ప్రజాగళం సభను విజయవంతం చేయాలని టీడీపీ నేతలు ప్రజలకు పిలుపిచ్చారు. ఈ సభ ద్వారా ప్రజలను మరింత చైతన్యపరచడంతో పాటు పాలకపార్టీ అరాచకాలను జనానికి వివరించనున్నారని ప్రతిపక్ష పార్టీ నేతలు చెబుతున్నారు.

చంద్రబాబు పర్యటన సాగేదిలా...

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ఆదివారం సాయంత్రం చంద్రబాబు దిగనున్నారు. అక్కడ నుంచి 216 జాతీయ రహదారి మీదుగా రోడ్‌షో చేపట్టనున్నారు. కుక్కలవారిపాలెం, దరివాదకొత్తపాలెం మీదుగా పట్టణంలోని జమ్ములపాలెం ఆర్‌వోబీ వద్దనున్న అంబేడ్కర్‌కూడలి వద్దకు చేరుకోనున్నారు. సాయంత్రం 5:30కు ప్రజాగళం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి చంద్రబాబు మాట్లాడనున్నారు. రాత్రికి ఇంజనీరింగ్ కళాశాలలోనే బస చేయనున్నారు.

లోటుపాట్లపై సమీక్ష!

టీడీపీ అధినేత చంద్రబాబు రాత్రికి బాపట్లలోనే బస చేయనున్న దృష్ట్యా సోమవారం ఉదయాన్నే ఆయా నియోజకవర్గాల అభ్యర్థులతో పార్టీ పరిస్థితిపై సమీక్షించనున్నారని సమాచారం. ముస్ముందు చేపట్టాల్సిన కార్యక్రమాలతో పాటు కూటమి నేతలతో సమన్వయంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. వైసీపీ వేధింపులతో పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, ఓట్ల అక్రమాల వంటివన్నీ సమీక్షల్లో చర్చకు రానున్నాయని తెలుస్తోంది.



హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కృష్ణప్రసాద్, వేగేశన

గొట్టిపాటి.. సమరశంఖం

● సెంటిమెంట్‌గా ఐదోసారి మక్కెనవారిపాలెం నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభం ● ఆరంభం అదుర్స్... పెద్దఎత్తున తరలివచ్చిన క్యాడర్

అద్దంకి, మార్చి 30: ఎన్నికల సమరానికి గొట్టిపాటి అద్దంకి నియోజకవర్గంలో సమరశంఖం పూరించారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న గొట్టిపాటి రవికుమార్ శనివారం సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. 2004 ఎన్నికలతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన రవికుమార్ మార్టూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. 2009 ఎన్నికల నాటికి మార్టూరు నియోజకవర్గం రద్దు కావటంతో గత మూడు ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయకేతం ఎగుర వేశారు. గత నాలుగు సార్లు మక్కెనవారిపాలెం నుంచే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన గొట్టిపాటి అదే సెంటిమెంట్‌తో ఐదోసారి కూడా అక్కడ నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

అయితే, శనివారం నాటి ఎన్నికల ప్రచారం గత నాలుగుసార్లు కంటే భిన్నంగా సాగినట్లు టీడీపీ శ్రేణులు అంచనా వేస్తున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటికి తిరిగి టీడీపీ మ్యానిఫెస్టో వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన అనూహ్యంగా ఉందన్న అభిప్రాయాన్ని క్యాడర్ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సంతమాగులూరు మండలంలో పలువురు వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకోవటంతో క్యాడర్ జోష్‌తో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభంలో పాల్గొన్న ప్రజలు, వచ్చిన స్పందనతో టీడీపీ క్యాడర్‌లో జోష్ రెట్టింపు అయ్యింది. రాజకీయాలలోకి అడుగుపెట్టినప్పటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా ప్రత్యేక గుర్తింపు ఉన్న గొట్టిపాటి గత ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నా తరచూ ఏ చిన్న కార్యక్రమం జరిగినా పాల్గొంటున్నారు. గత ఏడాది నుంచి సైకిల్ స్పీడు మరింత పెంచారు. ఈక్రమంలో నియోజకవర్గంలో సుమారు 72 గ్రామాలను కలుపుతూ సైకిల్‌యాత్ర నిర్వహించారు. ఇక బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ ద్వారా 40 గ్రామాలలో పాల్గొన్నారు. ఇలా ప్రత్యర్థి ఎవరు అనేది చూడకుండా తన పని తాను చేసుకునే గొట్టిపాటి శనివారం నుంచి ప్రారంభించిన ఎన్నికల ప్రచారం ద్వారా మరింత స్పీడు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. ఇంటింటి ప్రచారంతో పాటు మరికొన్ని గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ వచ్చే 40 రోజులు జోరుగా ప్రచారం నిర్వహించేలా సిద్ధం అయ్యారు. ఇప్పటికే గెలుపు ధీమాతో ఉన్నా టీడీపీ శ్రేణులకు శనివారం నాటి ప్రచార ప్రారంభ కార్యక్రమంతో రెట్టింపు అయ్యింది.



మహిళలకు టీడీపీ మానిఫెస్టో వివరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సమగ్రశిక్ష విభాగం జిల్లా సమన్వయకర్త మట్టా జ్యోత్స్న

దివ్యాంగ బాలల సహిత విద్యపై శిక్షణ

బాపట్ల, మార్చి 30 : బాపట్ల సమగ్రశిక్షా విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలల సహిత విద్యపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఏబీఎం స్కూల్ ఆవరణంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా సమన్వయకర్త మట్టా జ్యోత్స్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల విద్య గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌పీడబ్ల్యూడి 2016 చట్టంలో ఉన్న 21 వైకల్యాలు గురించి వివరించారు. జిల్లాలోని సహిత విద్యావిభాగం సంరక్షిత వారిచే జరిగే కార్యక్రమాలు గురించి ఐఈఆర్‌పీ దివ్యాంగ పిల్లలకు జరిగే సేవలు గురించి, ట్యాబ్‌లు ఏవిధంగా వినియోగించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో పి.శైలజ, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

భవితకేంద్రాలు వరం లాంటివి : జ్యోత్స్న

వేమూరు, మార్చి 30: ప్రత్యేక అవసరతలు కలిగిన విద్యార్థు లకు భవిత కేంద్రాలు వరం లాంటివని సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా సమన్వయకర్త మట్టా జ్యోత్స్న అన్నారు. శనివారం మండలంలోని జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ నిమిత్తం వైద్యశిబిరం నిర్వహించారు. వేమూరు, కొల్లూరు, అమ ర్తలూరు, చుండూరు, భట్టిప్రోలు మండలాలకు చెందిన భవిత కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు. శిబిరాన్ని జ్యోత్స్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ శిబిరంలో 150 మంది విద్యార్థులకు ఉపకరణాలు అందజేసే విధంగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, రోజ్ ల్యాండ్, ప్రధానోపాధ్యాయులు మూర్తి, భవిత కేంద్రాల ఉపాధ్యాయులు మోహన్‌రాజు, విజయలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి, శివకుమారి, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేజీ బేసిన్ చమురు గ్యాస్ హక్కుల కోసం ఉద్యమిద్దాం

● నల్లమడ రైతుసంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్

బాపట్ల, మార్చి30 : ఆంధ్రుల సొత్తు కేజీ బేసిన్ చమురు గ్యాస్ నిధుల వాటా కోసం పోరాటానికి సిద్ధం కావాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్ పిలుపునిచ్చారు. బాపట్ల ఎన్జీవోహోమ్‌లో శనివారం విశ్రాంత ప్రొఫెసర్ కారుమంచి విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభకు డాక్టర్ రాజమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ కేజీ బేసిన్ చమురు, గ్యాస్ ఉత్పత్తిలో మన వాటా వస్తే ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా చాలా బలపడుతుందన్నారు. కేంద్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల పూర్వ సలహాదారు మహదేవ్ మాట్లాడుతూ ఆంధ్ర తీరం నుంచి రోజుకు 1000 కోట్ల రూపాయల గ్యాస్ తీసుకెళుతున్నారని, అంబానీ ఆదాయంలో ఇది 30 శాతం ఉందన్నారు. అయినా మన రాష్ట్రానికి ఒక్క పైసా కూడా ఇవ్వటంలేదన్నారు. విశ్రాంత అధికారి హరి అవధానుల మాట్లాడుతూ కేజీ బేసిన్ నిధులలో మనం ఎంత నష్ట పోతున్నామో ప్రజలలో అవగాహన పెరగాలని దీనికి విద్యార్థులు, యువత ముందుకు రావాలన్నారు. బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ మేధావులు ప్రజలను చైతన్య పర్చటంలో ముందుండాలని కోరారు. సీఐటీయూ నాయకులు సి.హెచ్. మజుందార్ మాట్లాడుతూ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు మారాలన్నారు. అంబేద్కర్ అభ్యుదయ భావాల వేదిక నాయకులు గుదే రాజారావు, కొచ్చెర వినయ్‌రాజు మాట్లాడుతూ కేజీ బేసిన్, ఇతర మన రాష్ట్ర హక్కులపై గ్రామస్థాయిలో ప్రచారం జరగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు, జనవిజ్ఞానవేదిక నాయకులు కోట వెంకటేశ్వర్లురెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవీ బ్రహ్మయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్, మహిళానాయకులు దాసరి లక్ష్మీ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, విశ్రాంత అధ్యాపకులు గోరంట్ల శాంతారాం, హేతువాద సంఘం జిల్లా అధ్యక్షుడు కరణం రవీంద్రబాబు, భారత్ బచావో ఆందోళన నాయకులు కొల్లా నవజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న నల్లమడ రైతుసంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్

బాపట్లలో రన్ ఫర్ జీసస్

బాపట్ల, మార్చి30 : గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగ పురస్కరించుకొని ప్రతి ఏడాదివలే ఈ ఏడాది కూడా బాపట్లలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరైన ఈ కార్యక్రమాన్ని సాల్వేషన్ ఆర్మీ డీసీ గేరా థామస్ ప్రారంభించారు. ఎఫ్‌డబ్ల్యుకోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్‌లు, సంఘసభ్యులు జెండాలు పట్టుకొని ఏసుక్రీస్తును స్తుతిస్తూ క్రైస్తవగీతాలు ఆలపిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. సూర్యలంక రోడ్డులోని ఇండెన్‌గ్యాస్ గోదాం దగ్గర నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ విజయలక్ష్మీపురం మీదగా కొత్తపేట, దగ్గుమల్లివారిపాలెం, విలియంబూత్‌కాలేజి మీదగా అంబేద్కర్ సర్కిల్, గడియార స్తంభం సెంటర్, పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, టీచర్స్‌కాలనీ వరకు కొనసాగి తిరిగి పాత బస్టాండ్‌లోని సీటీజెడ్ చర్చి వరకు నిర్వహించారు. సంఘకాపరులు మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని, అందరని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలన్నారు. కార్యక్రమంలో జయపాల్, ప్రదీప్, రవిబాబు, జి.ఎ.మణిభూషణ్, నేవాహ్, జాన్ బెన్నిటీమ్, జాన్‌వెస్లీ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బాపట్లలో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

గేట్‌లో ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఘనసన్మానం

బాపట్ల, మార్చి 30 : గేట్ ఎంట్రన్స్‌లో ద్వితీయ ర్యాంక్ సాధించిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఘంటసాల రవితేజను శనివారం కళాశాలలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈసీఈ విభాగంలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్ సాధించిన రవితేజకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు రూ.50,116నగదు పురస్కారంతో సత్కరించారు. కళాశాల విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలతోపాటు గేట్, జీఆర్ఇ, టోఫెల్‌కు కూడా సన్నద్ధం కావటానికి కావాల్సిన సౌకర్యాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహనరావు, గెల్లి దిలీప్‌కుమార్, జాయింట్ సెక్రటరి కొమ్మినేని హరిపద్మప్రసాద్, కోశాధికారి తాళ్ళూరి రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.నజీర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ బి.చంద్రమోహన్, పరిశోధనల డీన్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థి రవితేజను సన్మానిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు తదితరులు

బీసీల రక్షణ, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

● మాజీ మంత్రి ఆనందబాబు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, మార్చి 30: బీసీ వర్గాల రక్షణ, సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మండలంలోని పల్లెకోనలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ బీసీలంటే వెనుకబడిన తరగతులు కాదని బీసీలంటే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ బీసీ నాయకులు బట్టు మల్లి కార్జునరావు మాట్లాడుతూ జయహో బీసీ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హర్షణీయమన్నారు. నక్కా ఆనందబా బు బీసీ కులాలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని రాబోయే ఎన్నికల్లో ఆనందబాబుకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వాకా శేషుబాబు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాయనప్ర సాద్, రాజులపాటి వెంకటేశ్వరరావు, పోతార్లంక రాజేష్, ఉల్లం గుంట వెంకట్రావు, పురమా నాగరాజు, గుర్రం నాగబాబు, సురేష్, శ్రీను, సుబ్బారావు, వెంకట నారాయణ, గాంధీ తదితరు లు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి ఎన్నికలకు సన్నద్ధం కావాలి

బూత్ స్థాయి నుంచి కమిటీలు ఎన్నికలకు సన్నద్ధం కావాల ని నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. వెల్లటూరు క్లస్టర్ పరిధిలోని పల్లెకోన, వెల్లటూరులలో శనివారం సాయంత్రం గ్రామస్థాయిలో బూత్‌ల వారీగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన ఎన్నికల నిర్వహణపై గ్రామ క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌ఛార్జ్‌లకు దిశా నిర్దేశం చేశారు. గ్రామస్థాయి బూత్ ఇన్‌ఛార్జ్ లు అందరిని కలుపుకుని పని చేయాలన్నారు. పల్లెకోనలో జరిగిన సమీక్షలో ఆళ్ళమూడి, రాచూరు, కోనేటిపురం, నూరేపల్లి, వెల్లటూరులో జరిగిన కార్యక్రమంలో పెదలంక, పెసర్లంక, చింతమోటు, పెదలంక, పెదపులివర్రు, ఓలేరు, గొరిగపూడి వెల్లటూ రు గ్రామాలకు చెందిన బూత్ స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెల్లటూరు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు పాల్గొన్నారు.



నరసాయపాలెంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న బాపట్ల రూరల్ పోలీసులు

గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు

బాపట్లరూరల్, మార్చి 30 : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలతో ఫ్లగ్ మార్చ్‌ను బాపట్ల రూరల్ పోలీసులు నిర్వహించారు. బాపట్ల మండల పరిధిలోని నరసాయపాలెం, జమ్ములపాలెం గ్రామాలలో రూరల్ సీఐ శ్రీహరి, ఎస్సై వి.రవిశంకరరెడ్డి కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతును నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

● భట్టిప్రోలు, మార్చి 30: ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బాప ట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో బీఎస్ఎఫ్ జవాన్లు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తెలిపారు. రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, వేమూరు సీఐ పి.రామకృష్ణ సూచనలతో మండలంలోని వెల్లటూరు, భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల్లో శనివారం బీఎస్ఎఫ్ జవాన్లతో కవాతును నిర్వహించామన్నారు. గ్రామ ప్రధాన కూడళ్ళు, మెయిన్‌రోడ్లపై ఆయుధాలను ధరించి జవాన్లు, స్థానిక పోలీసులు కవాతులో పాల్గొన్నారు. ఓటర్లు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు.

ఉపాధ్యాయులకు సమాజంలో ఎనలేని గౌరవం

● రిటైర్డ్ ఉపాధ్యాయుడు కావూరి శ్రీనివాసరావు

పిట్టలవానిపాలెం, మార్చి30 : ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు సమాజంలో ఎనలేని గౌరవం లభిస్తుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు కావూరి శ్రీనివాసరావు అన్నారు. చందోలు నీలిబంగారయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు కొల్లిపర మురళీధరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల తల్లిదండ్రుల విద్యాకమిటీ ఛైర్మన్ షేక్.రహమాన్ అధ్యక్షత వహించారు. మండల యూటీఎఫ్, ఎస్టీయూ మండలశాఖాధ్యక్షులు మహ్మద్ రహంతుల్లా, గుడివాడ అమర్‌నాథ్ సంయుక్తంగా మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు మరింత కీర్తి ప్రతిష్టలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగవిరమణ చేసిన కొల్లిపరమురళీధరరావు దంపతులకు ఆయా శాఖల ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా పూలమాలలతో, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయపాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.శైలజ, పి.పద్మారావు, కె.మాధవరావు, వివిధపాఠశాలల ఉపాధ్యాయులు రమేష్, బత్కురున్నీసా, షకీలాబేగం, ధన్ మాస్టర్, రమేష్, సుబ్బయ్య, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ సేవలు అభినందనీయం

బాపట్ల, మార్చి 30 : మూడున్నర దశాబ్దాలుగా విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఎస్‌వీఆర్‌పీ ప్రసాద్ సేవలు అభినందనీయమని అన్నవరపు విద్యాభివర్ధిని సంఘం నాయకులు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ ఉద్యోగవిరమణ పొందుతున్న ప్రసాద్‌కు శనివారం పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘ కార్యదర్శి, కరస్పాండెంట్, ఉపాధ్యక్షుడు బొమ్మిశెట్టి హరినాథ మురళీ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది పాఠశాల పాలకవర్గం, ఉన్నతాధికారులు, తోటి ఉపాధ్యాయుల మన్ననలను పొందారని కొనియాడారు. కార్యకమంలో సంఘ అధ్యక్షుడు వైవీ నరసింహారావు, కొంపల్లి గంగాధరరావు, దీక్షితులు ఎడ్ల సత్యవతి, పులిపాక రఘురాం, తిమ్మరాజు వెంకటసుబ్బారావు, పురం వెంకట సాంబశివరావు పాల్గొని ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు.

రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించిన సమాధులు



కర్లపాలెం దాస్‌నగర్ శ్మశానంలో సమాధులు శుభ్రం చేసి విద్యుత్ దీపాలు అలంకరించిన చిత్రం

బాపట్ల, మార్చి 30 : సర్వమానవాళి పాపపరిహారం నిమిత్తం, లోక రక్షకుడుడైన ఏసుక్రీస్తు కల్వారి సిలువలో రక్తం కార్చి మృత్యుంజయుడై మూడోవరోజు తిరిగి లేచిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈస్టర్ పండుగ వేడుకను క్రైస్తవులు అత్యంత ఘనంగా నిర్వహించుకుంటారు. గుడ్‌ఫ్రైడే రోజు ఏసుక్రీస్తును సిలువ వేయగా ఈస్టర్ పండుగ రోజు ఆయన పునరుద్ధారుణుడయ్యారు. మృతి చెందిన తమ పూర్వీకులను ఈసందర్భంగా స్మరించుకుంటూ సమాధులు శుభ్రం చేసి రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్ధనలు చేయటం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం పట్టణ, మండలాలలోని క్రైస్తవ శ్మశానాలలో శనివారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున సమాదులు శుభ్రం చేసే పనిలో క్రైస్తవులు నిమగ్నమయ్యారు. ఆదివారం ఈస్టర్ వేడుకను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

పిట్టలవానిపాలెం, మార్చి 30 : మండలంలోని జిఎన్‌పాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదానికి రెండు పూరిళ్ళు దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జిఎన్‌పాలెం గ్రామసర్పంచ్ దబ్బకూటి మాధవరావు ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు చొప్పున ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్

రేపల్లె, మార్చి 30: ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్ అన్నారు. శనివారం నగరం గ్రామంలో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల కు ఓటు వేయడానికి కావాల్సిన అన్ని సదుపాయాలను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రానికి ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాలేనివారికి హోమ్ ఓటింగ్ ఆప్షన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. తహసీల్దార్ శిల్పా, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, మస్తాన్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేలా షారోన్

ఖైదీలకు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

రేపల్లె, మార్చి 30: క్షణికావేశానికి లోనై జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు ప్రతిఒక్కరూ న్యాయంపై అవగాహన పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక సబ్ జైల్లో ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న చట్టాలపై ఖైదీలు అవగాహ న పెంపొందించుకోవాలన్నారు. మీపై మీకుటుంబాలు ఆదారపడి ఉం టాయని క్షణికావేశం కారణంగా కుటుంబాల్లో అనుచిత పరిస్థితి ఏర్పడుతుందని అలాంటి పొరపాట్లు మరలా చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ జగదీష్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.రూపశ్రీ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు

ఎన్నికల నియమావళిపై అవగాహన కలిగి ఉండాలి

● రిటర్నింగ్ అధికారి వసంతరాయుడు

వేమూరు, మార్చి 30 : ఎన్నికల నిర్వహణలో పాల్గొని వివిధ విభాగాల ఉద్యోగులు ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహ న కలిగి ఉండాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి వసంతరాయుడు తెలిపారు. శనివారం వేమూరులోని రోశయ్య మీటింగ్ హాల్లో ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవో లు, సెక్టార్ అధికారులు మాస్టర్ ట్రైనర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్వో మాట్లాడుతూ సెక్టారు అధికారులు మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాపు నిర్వహణ నిమిత్తంగా ఎన్నికల నియమావళిపై సుశిక్షణతో సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించిన వర్క్‌షాపును సోమవారం నిర్వహిస్తామన్నారు. పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చేందుకు నియమ నిబంధనలకు సంబంధించిన అన్ని విషయాలను ముందుగానే పరిశీలించుకుని రికార్డు చేసుకోవాలని సూచించారు.

ధరల భారం మోపిన బీజేపీ ప్రభుత్వం : సీపీఎం

భట్టిప్రోలు, మార్చి 30: రాష్ట్రానికి ద్రోహం అన్యాయం చేసి దేశంలో ప్రజలందరిపై ధరల భారం మోపిన బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య అన్నారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో ధనంతులను పెంచిపోషిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, మండల కమిటీ సభ్యులు కె.రామస్వా మి, మురుగుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్ మార్పుపై సమాచారం లేదని ఫిర్యాదు

అమృతలూరు, మార్చి 30: మండల పరిధిలోని గోవాడలో 66, 67 పోలింగ్ బూత్‌లపై తమకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మార్పు చేశారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గోవాడలో పంచాయతీ కార్యాలయం సమీపంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గతంలో పోలింగ్‌బూత్‌లు ఏర్పాటు చేశారు. కాని ఇటీవల అధికారులు గ్రామస్థులకు, రాజకీయపార్టీలకు ఎలాంటి సమాచారం ఇవ్వ కుండా మార్పు చేశారని దీనిపై పునరాలోంచి చర్యలు తీసు కోవాలని గ్రామస్థులు కోరారు.

వైభవంగా మల్లేశ్వరస్వామి, నందీశ్వరుని పునఃప్రతిష్ఠ

కొల్లూరు, మార్చి 30: గంగా పార్వతీ సమేత అనంత భోగేశ్వర స్వామి ఆలయంలో మల్లేశ్వరస్వామి, నందీశ్వరుని పునః ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగాయి. శనివారం కొల్లూరులోని శివాలయంలో ఉదయం 11.45 నిమిషాలకు మల్లేశ్వరస్వామివారి వాయు ప్రతిష్ఠ మహోత్సవం, హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతీ స్వామి ఆధ్వర్యంలో యాజ్ఞికులు హోమాలు జరిపి ప్రతిష్ఠించారు. అనంతరం అభిషేకాలు, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు, భాగవతుల శ్రీనివాసరావు దంపతులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను ఈవో జి.శ్రీనివా సరావు, ఆలయ ఛైర్మన్ యడ్ల వెంకటేశ్వరరావు, కల్లూరి సూర్యనారాయణ మూర్తి, తాడేపల్లి రామకృష్ణ, పర్యవేక్షణలో అర్చకులు కొమ్మూరు శివప్రసాద్, గాడేపల్లి శివ, అనంతశర్మలు పాల్గొన్నా రు.

ఉపాధిహామీ పథకాన్ని నీరుకారుస్తున్న ప్రభుత్వాలు : సీపీఐ

బాపట్ల, మార్చి 30 : వలస కూలీల నియంత్రణ కోసం అనేక పోరాటాల ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుకొస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పథకాన్ని నీరుగార్చే విధంగా చేశాయని సీపీఐ జిల్లా నాయకుడు జేబీ శ్రీధర్ అన్నారు. సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం సక్రమంగా అమలు చేయకపోవటం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు భుక్తి కోసం దూరప్రాంతాలకు వలస వెళ్ళే క్రమంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం

● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 30: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్‌ను అందిస్తామని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో క్లస్టర్-4లో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34శాతం నుంచి 24 శాతం కు తగ్గించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత 34శాతం రిజర్వేషన్‌ను పునరుద్ధరిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34శాతం అమ లు చేస్తామని, తక్కువ జనాభాతో ఎన్నికలకు పోటీ చెయ్యలేని వర్గాల కు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, బీసీ సెల్ కార్య దర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కుదరవల్లి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పంతాని సాయికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సమ్మెట బసవారావు, బాపట్ల జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి తాతా ఏడుకొండలు, రేపల్లె రామాంజనేయులు, మోర్ల అంజయ్య, కె.కోటేశ్వరరావు, విచారపు వీరయ్య, చిప్పల పార్థసార థి, విశ్వనాథపల్లి నాగరాజు, క్లస్టర్ల సమన్వయకర్త జీవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆనందబాబు విజయం కోరుతూ ప్రచారం

కొల్లూరు, మార్చి 30: వేమూరు నియోజకవర్గ టీడీపీ, జనసే న, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తరపున టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం మండలపరిధిలోని యాదవపాలెం, బొద్దులూరుపాడు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి ఆనందబాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, బాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, యలవర్తి కోటేశ్వరరావు, గుమ్మడి శివ, సుంకర రాంబాబు, ఎన్నారై మణికంఠ, కొలుసు జనార్దన్, బెల్లంకొండ కృష్ణ, కొత్తపల్లి మధు, కాసరనేని మోహన్, కుడితిపూడి వెంకటేశ్వరరావు, సుంకర రాంప్రసాద్, జొన్నలగడ్డ దనుంజయ్, తలశిల పండబ్బాయి, కుడితిపూడి బసవయ్య, సింహాద్రి సుబ్బారావు, నాగళ్ల వెంకటకృష్ణారావు, నాగళ్ల రాంబాబు, కొడాలి వెంకటనారాయణ, ఎంపీటీసీ రాంబాబు, గొరికపూడి ప్రసాద్, వేములపల్లి మోహనకృష్ణ, జిఎల్‌జి భగవాన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



యాదవపాలెంలో ఆనందబాబు విజయం కోరుతూ ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

జనసేన శ్రేణుల ప్రచారం

వేమూరు, మార్చి 30 : తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన వేమూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం జనసేన శ్రేణులు పెరవలిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త ఊస రాజేష్ ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న శ్రేణులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. ఆనందబాబు విజయం కోసం కృషి చేయా లని కోరారు. కార్యక్రమంలో చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు దాది సీతారామయ్య, గ్రామ అధ్యక్షుడు దాసరి రమేష్, నియోజకవర్గ నాయకులు దాసరి రంగా, జంపని గ్రామ అధ్యక్షుడు బండారు నాగరాజు, గాజుల తిరుమలరావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నలుకుర్తి లక్ష్మణ్ పాల్గొన్నారు.

వైసీపీ ఇన్‌చార్జి వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ శ్రేణులు

అమృతలూరు, మార్చి 30: వేమూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడిలోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ ఎన్నారైలు ఎన్నికలకు వచ్చి గ్రామాల్లో గొడవలు చేస్తే వారి వారి దేశాలకు తిరిగి వెళ్లే పరి స్థితి లేకుండా చేస్తామని హెచ్చరించడం బెదిరింపు చర్య అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరి ఓటు వారు వేసుకునే దమ్ము సత్తా ఉందా అంటూ టీడీపీ నాయకులును హెచ్చరించడం వంటి చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. మండల రిటర్నింగ్ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ ఫణీంద్రకు వినతిపత్రం అందించారు. యలవర్తి బ్రహ్మానందం, క్రొత్తపల్లి రవీంద్రబాబు, మాచ్యూస్, దేవకుమార్, ఆళ్ళ అంకమ్మారావు, మండవ రమేష్, కావూరి సత్యనారాయణ, కృష్ణ, అజయ్, తదితరులు ఉన్నారు.



ఆర్ఐ ఫణీంద్రకు వినతి పత్రం అందజేస్తు న్న టీడీపీ నాయకులు

● కొల్లూరు, మార్చి 30 : వైసీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు ఖండించారు. శనివారం కొల్లూరులో మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ మాట్లాడుతూ, కొండెపి ఇన్‌చార్జిగా అశోక్‌బాబు ఉన్న సమయంలో పల్నాడులో చేసిన ఇసుక మాఫియా, కొండెపిలో చేసిన రాజకీయాల వల్ల మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మీపై పంప్లైట్స్ వేసి పంచిన చరిత్ర నీదని విమర్శించారు. ఇలాంటి రాజకీయాలు చేస్తే ఇక్కడ నుంచి కూడా తరిమి కొట్టే రోజులు ముందు ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో ఉపసర్పంచ్ దూళిపూడి కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గొరికపూడి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
- మక్కెనవారిపాలెంలో

ఎన్నికల ప్రచారం ప్రారంభం

సంతమాగులూరు, మార్చి 30: అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీని సాగనంపాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మక్కెనవారిపాలెంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గత నాలుగు పర్యాయాలు ఇదే గ్రామం నుంచి ఎన్నికల శంఖారావం ప్రారంభించి విజయం పొందటంతో, ఆదే సెంటిమెంట్‌తో ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని బీసీ కాలనీలోగల అంకమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు.

ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగం ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం అప్పుల పాలయిందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరో 50 రోజులలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని రవికుమార్ పేర్కొన్నారు. అహంకారం ఉన్న వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అహంకారమే అతని రాజకీయ అంతానికి దారితీసే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల ముందు ఒక్క చాన్స్ అన్న జగన్ రెడ్డి నేడు పిడిగుద్దులు గుద్దుతున్నారని చెప్పారు. ఈ ఐదేళ్లలో ఎవరి జీవితాల్లోనైనా వెలుగొచ్చిందా? అని ప్రశ్నించారు. ఊర్లు, ఊర్లు ఏకమై వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీని ఓడించాలన్నారు. ఈ ఎన్నికలు అహంభావంతో విర్రవీగుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి, 5 కోట్ల మందికి జరుగుతున్న పోరాటమని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు మండిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

అద్దంకి, మార్చి 30: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌ను 4 వేల రూపాయలకు పెంచటం జరుగుతుందని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. మండలంలోని ధర్మవరం, కలవకూరులలో జరిగిన సమావేశాలలో ఎమ్మెల్యే రవికుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ టీడీపీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి విస్తృతంగా ప్రజలలోకి తీసుకుపోవాలన్నారు. మహిళా సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారు. సమావేశాలలో టీడీపీ మండల అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావు, కరి పరమేష్, సందిరెడ్డి రమేష్, చాగంటి రాజేంద్ర ప్రసాద్, బండారుపల్లి శ్రీనివాసరావు, రవి, గుర్రం నాగరాజు, కొండలు, తదితరులు పాల్గొన్నారు.


మక్కెనవారిపాలెంలో ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

నేడు మణికేశ్వరంలో ఇంటింటి ప్రచారం

అద్దంకి, మార్చి 30: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చేపట్టిన ఎన్నికల ప్రచా రం రెండోరోజు ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి అద్దంకి మండలంలో నిమణికేశ్వరంలో నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో అంశాలు, అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలు గురించి వి వరించనున్నారు.

లారీ బోల్తాపడి డ్రైవర్ మృతి

బల్లికురవ, మార్చి 30: అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్రీ య రహదారి వైదన గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి బట్టల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో డ్రైవర్ గుర్రాల సురేష్(25) అక్కడికక్కడే మృతి చెందగా, మరో డ్రైవర్ పూర్ణచంద్రరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్‌ఐ బాలకృష్ణ కథనం ప్రకారం.. వరంగల్ నుంచి నూతన బట్టలతో చిత్తూరు వెళ్తున్న లారీ వైదన గ్రామ సమీపంలో పాల డెయిరి వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా మల్లారెడ్డిపల్లెకు చెందిన డ్రైవర్ సురేష్ లారీ స్టీరింగ్ ఒత్తిడితో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీలో ఉన్న మరో డ్రైవర్ మేడిపల్లి పూర్ణచంద్రరావుకు తీవ్రగాయాలు కావటంతో హైవే అంబులెన్స్‌లో నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

బల్లికురవ, మార్చి 30: మద్యానికి బానిసై కుటుంబసభ్యులను పట్టించుకోకుండా ఎలుకల మందు తిని కొణిదెనకు చెందిన తస్నీరు వేణుబాబు(25) ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఏఎస్‌ఐ బండి శ్రీనివాసరావు కథనం మేరకు.. మండలంలోని కొణిదెన బీసీ కాలనీకి చెందిన తస్నీరు వేణుబాబు బేల్దారి పనులు చేస్తూ మద్యానికి బానిసగా మారాడు. నిత్యం మద్యం తాగి కుటుంబసభ్యులను పట్టించుకోకుండా ఉంటూ ఇంట్లోనే గురువారం రాత్రి ఎలుకల మందు తిని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వారి కుటుంబ సభ్యులు చికిత్సకై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి హనుమంతరావు ఫిర్యాదు మేరకు వైద్యశాల నుంచి వచ్చిన రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీపై కేసు నమోదు

బల్లికురవ, మార్చి 30: మండలంలోని కొమ్మినేనివారిపాలెం, కొప్పెరపాడు గ్రామాలలో ఇటీవల మూడు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. రైతులు, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు శనివారం బల్లికురవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరగటంతో రెండు గ్రామాల్లోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఏఈ తెలిపారు.

ప్రమాదంలో తల్లీ కొడుకులకు తీవ్రగాయాలు

బల్లికురవ, మార్చి 30: మండల పరిధిలోని అద్దంకి- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి కొప్పెరపాడు గ్రామం వద్ద బైకు హ్యాండిల్‌కు ఆటో తగలటంతో తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం సంతమాగులూరు వైపు నుంచి అద్దంకి వైపు మేర్ల వేణుగోపాల్‌రెడ్డి, ఆయన తల్లి కోటేశ్వరమ్మ బైకుపై వస్తున్నారు. కొప్పెరపాడు వద్దకు వచ్చేసరికి ముందువెళుతున్న ఆటోను క్రాస్‌చేసే సమయంలో బైకు హ్యాండిల్ ఆటోకు తగిలి కిందపడటంతో తల్లీకుమారుడు గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంపై స్టేషన్ రైటర్ అంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తెకు గాయాలు

బల్లికురవ, మార్చి 30: మండలంలోని అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి రామాంజనేయపురం గ్రామం వద్ద ఆటోని ఢీకొని బైకుపై ఉన్న తండ్రి, కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు.. పంగులూరు మండలం కొండమూరు గ్రామానికి చెందిన శొంఠి వీరాంజనేయులు, అయన కుమార్తె నవ్యలు శనివారం బైకుపై పల్నాడు జిల్లా బొల్లాపల్లి వెళుతున్నారు. ఈక్రమంలో రామాంజనేయపురం వద్ద ఆటోను ఢీకొట్టడంతో గాయపడ్డారు.

చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్‌బాబు

చీరాల టౌన్, మార్చి 30: చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్‌బాబు రెండోసారి ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలు కోర్టు ఆవరణలో శనివారం నిర్వ హించారు. 212 ఓట్లకుగాను 172ఓట్లు రమేష్‌బాబుకు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా బోయిన శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కె.ఉదయ్‌భాస్కర్, సహాయకార్యదర్శిగా ఆలూరి మణినాగశయన, కోశాధికారిగా నాశిన రామకోటేశ్వరరావు, లైబ్రరీ కార్యదర్శిగా ఎస్.కామేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శిగా రాజా సాల్మన్ తదితరులు ఎన్నికయ్యారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగిఉండాలి

పర్చూరు, మార్చి 30: ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణపై సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని ఏఆర్‌వో సీహెచ్ సుబ్బయ్య అన్నారు. శనివారం స్థానిక క్రీడా వికాస కేంద్రం ప్రాంగణంలో ఈవీ ఎంల పనితీరు, ఏ ఫారం ఎలా పూర్తిచేయాలి, ఈవీఎంలు మొరాయిస్తే ఎటు వంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలపై మాస్టర్ ట్రైనర్లు సెక్టార్ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.రవీందర్ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ నిర్వహణలో ఉండే పీవో, ఏపీవోలకు శిక్షణ ఇచ్చే అధికారులతో ఈకార్యక్రమం ఏర్పాటుచేశారు. మాస్టర్ ట్రైనర్, చినగంజాం తహసీల్దార్ ఫణీంద్రబాబు డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో పర్చూరు యద్దనపూడి, మార్టూరు, కారంచేడు తహసీల్దార్‌లు సీహెచ్ సుబ్బయ్య వై.నాగరాజు, కె.సంధ్యశ్రీ, మెహర్‌బాబు, ఎన్నికల డీటీ సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్లు ఇ.రాజశేఖర్, రాఘవరెడ్డి, దేవేందర్, ఎస్‌వో శ్రీమన్నారాయణ, 38 మంది సెక్టార్ అధికారులు, 18 మంది మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు.

ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి


ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ కార్యాచరణపై చర్చిస్తున్న సెయింట్‌ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చీరాల, మార్చి 30: సెయింట్‌ఆన్స్ కళాశాలలో సోమవారం నుంచి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ తరగతులు ప్రారంభిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ అవకాశాన్ని పాలిసెట్‌కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో శనివారం ఉచిత కోచింగ్‌కు సంబంధించి కార్యాచరణపై చర్చించారు. ఉచిత కోచింగ్ పొందగోరే అభ్యర్థులు 95055 18288, 97043 26660,80744 30250,72071 23457 నెంబర్లకు ఫోన్‌చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.విజయభాస్కరరెడ్డి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.అమరనాథ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

రాములవారికి తలంబ్రాల ప్రక్రియ ప్రారంభం

చీరాల, మార్చి 30: స్థానిక పాపరాజుతోట నుంచి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీరామనవమి రోజు సీతారాముల కల్యాణానికి తీసుకెళ్లే తలంబ్రాలకు పసుపు దంపుడు కార్యక్రమాన్ని భక్తులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, ఆయన సతీమణి గీతలు ముఖ్యఅతిథులుగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్‌బాబు

చీరాల టౌన్, మార్చి 30: చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేష్‌బాబు రెండోసారి ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలు కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించారు. 212 ఓట్లకుగాను 172ఓట్లు రమేష్‌బాబుకు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా బోయిన శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కె.ఉదయ్‌భాస్కర్, సహాయకార్యదర్శిగా ఆలూరి మణినాగశయన, కోశాధికారిగా నాశిన రామకోటేశ్వరరావు, లైబ్రరీ కార్యదర్శిగా ఎస్. కామేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శిగా రాజా సాల్మన్ తదితరులు ఎన్నికయ్యారు.

సభలు, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలి

పర్చూరు, మార్చి 30: ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు తదితర అంశాలకు సంబంధించి ఆయా రాజకీయ పార్టీలు తప్పక అనుమతులు తీసుకోవాలని పర్చూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పార్టీ తప్పక ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా 24 గంటల వ్యవధిలోపే అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగే విధంగా ఆయా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్‌లు సీహెచ్ సుబ్బయ్య, ఎం.ప్రమీల, వివిధ శాఖల అధికారులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిపొందాలి

మార్టూరు, మార్చి 30: నాటుకోళ్లను పెంచుకుంటూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి పొందాలని ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకటమోహనరావు అన్నారు. శనివారం స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో 28 ముస్లిం కుటుంబాలకు నాటుకోళ్ల యూనిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఏకమ్ సంస్థ (అమెరికా) సహకారంతో మహిళలకు నాటుకోళ్ల యూనిట్లను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.

సంస్థ కార్యదర్శి జాష్టి అనూరాధ మాట్లాడుతూ నాటుకోళ్ల గుడ్లు ద్వారా పోషక విలువలు గలిగిన ఆహారం పొందవచ్చునని చెప్పా రు. కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులకు బాధితుడు అప్పగింత

స్వర్ణ(పర్చూరు), మార్చి 30: కారంచేడు మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు(24) తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని రాష్ట్ర పోలీసు కంట్రోల్ రూంకి శనివారం వాట్సప్ వీడియా పంపాడు. సమాచారం అందుకున్న ఎస్పీ వకుల్ జిందాల్ స్పందించారు. స్థానిక పోలీసులకు సమాచారం పంపి అప్రమత్తం చేశారు. ఇంకొల్లు సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో కారంచేడు పోలీసు సిబ్బంది అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా బాధితుడిని గుర్తించి, కుటుంబసభ్యులకు అప్పగించారు. యువకుడు ఎందుకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడో పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. సకాలంలో ఎస్పీ స్పందించి తక్షణ చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మేదరమెట్ల, మార్చి 30 : మండలంలోని బొడ్డువానిపాలెంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. మేదరమెట్ల- నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి సమీపంలో నూతనంగా ఏర్పాటుచేశారు. మూడు రోజులుగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వేద పండితులు ఆధ్వర్యంలో జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం మహిళలు కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అభివృద్ధి, సంక్షేమం టీడీపీ లక్ష్యం

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, మార్చి 30: అభివృద్ధి, సంక్షేమం టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన పది ఎస్టీ కుటుంబాలు శనివారం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సాంబశివరావు పార్టీ కండువాలు మెడలో వేసి స్వాగతించారు. అలాగే, యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన మైనారిటీ, బీసీ కుటుంబాలు పార్టీలో చేరారు. వారిని ఏలూరి స్వాగతించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు రాజకీయంగా గుర్తింపు లభించిందని చెప్పారు. రాజకీయంగా వారు ఉన్నత పదువులను అలంకరించడంలో తెలుగుదేశం పార్టీ సహకారం అందించిందన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. నిరుద్యోగ యువత, మహిళలకోసం ప్రత్యేక పథకాలను పార్టీ అధినేత చంద్రబాబు ఏర్పాటుచేస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పని చేయాలన్నారు.

అరాచక వైసీపీని సాగనంపుదాం!

పర్చూరు, మార్చి 30: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం పర్చూరు ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మిగిల్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అరాచక వాది జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతలపాడులో జరిగిన


నూతలపాడులో పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే సాంబశివరావు


ఏలూరి సమక్షంలో పార్టీలో చేరిన చిమ్మిరిబండ ఎస్టీ కుటుంబాలు

కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు విన్నకోట రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వైసీపీ నేతలు కంభంపల్లి పోతురాజు, కంభంపల్లి నాగేశ్వరరావు, పాశం మస్తాన్, కంభంపల్లి పెద్ద కోటేశ్వరరావు, గుగ్గిలం వీరాంజనేయులు, కంభంపల్లి నాగభూషణం, నాగేశ్వరావు, పోతురాజు, గన్నవరపు బాలకృష్ణ, జగదీష్, గన్నవరపు రాజశేఖర్, కంబాలపల్లి మస్తాన్, శ్రీకాంత్, జూపూడి భాస్కర్‌రావు, జూపూడి మార్కు, కుర్రీ యోగానంద రెడ్డి, కంకట శ్రీనివాసరావు, గ్రంధి సీతారామయ్య, జయరాజ్, మార్పు అంజయ్య లాజర్, బోలెద్దు సురేష్, సందీప్, షేక్.జిలానీ, ఇబ్రహీం, పఠాన్ మాబూసుభానీ, బాజీ, మస్తాన్, రాజా, కనపర్తి, గన్నవరపు వెంకటేశ్వర్లుకు ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో విన్నకోట సతీష్, షేక్ బాజీమా, గుమ్మడి వాసుబాబు, అద్దంకి రామ సుబ్బారావు, తమ్మలూరి సుబ్బారావు, తమ్మలూరి శివ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ పలకరింపులు

స్వర్ణ(పర్చూరు), మార్చి 30: కారంచేడు మండలం స్వర్ణలోని కాలనీలతోపాటు, గ్రామంలో ఏలూరి పర్యటించారు. ప్రధాన కూడలిలో ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. సోమిశెట్టి శ్రీకాంత్ కుమార్తెను, చింతపల్లి హనుమంతురావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట నాగమల్లేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎస్సీ కాలనీని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

- కూటమి అభ్యర్థి కొండయ్య పిలుపు

చీరాల, మార్చి 30: రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించాలని టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబాయిని చంపిన వ్యక్తే, ఆయనను చంపింది ఎవరో దేవుడికి తెలుసని అనటం వైసీపీ మోసపు మాటలకు పరాకాష్టన్నారు. సుపరిపాలన ప్రజలకు అందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం అనివార్యమన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలి

చీరాల, మార్చి, 30: బీసీ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. మండల పరిధిలోని తోటవారిపాలెం భావనారుషిపేట, చంద్రమౌళినగర్‌లో శనివంరాం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నేతన్నలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్‌తో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఇవే విషయాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆదివారం బాపట్లలో జరిగే చంద్రబాబు సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుద్దంటి చంద్రమౌళి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చంద్రమౌళినగర్‌లో బీసీ ఆత్మీయ సమావేశంలో యువకులతో కూటమి అభ్యర్థి కొండయ్య

కొండయ్య దంపతులు ప్రత్యేక పూజలు


చీరాల, మార్చి 30: స్థానిక పాపరాజుతోట నుంచి ప్రతి ఏడాది ఆనవాయితీగా భద్రాచల రాములవారికి పంపే కల్యాణం తలంబ్రాలు సిద్ధం చేసేందుకు శనివారం పసుపు దంచుడు కార్యక్రమాన్ని భక్తులు చేపట్టారు. కూటమి అభ్యర్థి కొండయ్య, బాలకొండమ్మ దంపతులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కొండయ్య దంపతులు పసుపును రోటిలో సంప్రదాయబద్ధంగా దంచారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్చూరు వైసీపీలో రగులుతున్న చిచ్చు

- బాలాజీతో కలిసి పనిచేయలేం.. పార్టీ మారం
- అసమ్మతి స్వరం వినిపిస్తున్న

కారంచేడు ఎంపీపీ, ఇతర నేతలు

చీరాల, మార్చి 30: వైసీపీ పర్చూరు నియోజకవర్గంలో నెలకొన్న చిచ్చు రగులుతోంది. ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీపై పలువురు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారు. కారంచేడు మండల పరిషత్ అధ్యక్షుడి చాంబర్‌లో శనివారం అసమ్మతి నేతలు బాలాజీపై స్వరం వినిపించారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైసీపీ మండల కన్వీనర్ దండా చౌదరి తదితరులు మాట్లాడుతూ యడం బాలాజీ ఒంటెద్దు పోకడకు పోతున్నారని చెప్పారు. పార్టీ నాయకులకు కనీస మర్యాదు ఇవ్వటం లేదన్నారు. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. ఈక్రమంలో బాలాజీతో కలిసి పనిచేయలేమన్నారు. అయితే పార్టీ మారబోమని స్పష్టం చేశారు. పార్టీలో ఉంటే ఉండండి.. లేదంటే వెళ్లిపోండని బాలాజీ అనటం ఆయన నిరంకుశ ధోరణికి నిదర్శనమన్నారు. తాము సుదీర్ఘకాలంగా పార్టీలో పని చేస్తున్నామని చెప్పారు. తిమిడిదపాడులో జరిగిన కార్యక్రమంలో స్థానిక నేతకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవటం సరికాదన్నారు. తమ మనోభావాలు దెబ్బతిన్న తీరును, ఇదే పంథాను కొనసాగిస్తే పార్టీకి కలిగే నష్టాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీపై అసమ్మతి స్వరం వినిపిస్తున్న కారంచేడు మండల నాయకులు

కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

మార్టూరు, మార్చి 30: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజానీకం ఎలాంటి అభద్రతా భావాలకు, ఆందోళనకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో శనివారం మండలంలోని కోనంకి, కోలలపూడి, బొల్లాపల్లి గ్రామాలలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో కలిసి 25 మంది కేంద్ర బలగాలతో వీధులలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అల్లరి మూకలు, అసాంఘిక పనులకు పాల్పడే వ్యక్తుల ఆట కట్టించేందుకు పోలీసులు అన్నివేళలా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పోలీసులు ప్రజలకు అండగా ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేవ్యక్తులపై తక్షణమే స్పందిస్తామన్నారు. గ్రామస్థులు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు మహబూబ్ బాషా, సైదా పాల్గొన్నారు.


కోనంకిలో కవాతు చేస్తున్న ఎస్‌హెచ్‌వో రాజశేఖర్ రెడ్డి తదితరులు

రేపటినుంచి పాలిసెట్ ఉచిత శిక్షణ

అద్దంకి, మార్చి 30: పాలిసెట్ అభ్యర్థులకు శింగరకొండ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వరప్రసాద్, కోర్సు డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ ప్రిల్ 27న జరిగే పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు సోమవారం నుంచి ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు 9949141277, 9705518378 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.